# నలుదిక్కులు

జాతీయ డిజిటల్ తెలుగు దినపత్రిక

ప్రతిక్షణం - ప్రజల పక్షం

ఎడిటర్ : వీరయ్య. బొబ్బిళ్ళపాటి | గురువారం | 1/1/2026 | సంపుటి : 8 | సంచిక :210





# అసెంబ్లీకి కేసీఆర్..

- రేవంత్ సర్కార్‌ను ఇరకాటంలో పెట్టేలా గులాబీ బాస్ ప్లాన్
- అసెంబ్లీకి హాజరుపై ముఖ్యనేతల సమావేశం
- గులాబీ బాస్ కేసీఆర్ ఇండైరెక్ట్ హింట్ ఇచ్చినట్లు
- సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన మాజీ సీఎం
- జనవరి 2 నుంచి జరిగే అసెంబ్లీ సెషన్‌కు కేసీఆర్..
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చలో పాల్గొననున్న గులాబీ బాస్




హైదరాబాద్ డిసెంబర్ 31 (నలుదిక్కులు) 14 ఏళ్ల పోరాటం. పదేళ్ల అధికారం. రెండేళ్ల ప్రతిపక్ష పాత్ర. ఒకే ఒక్కడు. ఆయనే కేసీఆర్. నాడు ఉద్యమ నాయకుడిగా అయినా..తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా.. ఇప్పుడు ప్రతిపక్ష నేతగా..ఆయన ఫాంహౌస్‌లో ఉన్నా వార్తే. తెలంగాణ భవన్‌కు వచ్చినా హాట్ టాపికే.అసెంబ్లీకిఅటెండ్ అయితే అందరిలో క్యూరియాసిటీ. అలాంటి సీనే మళ్లీ రిపీట్ అయింది. ఆఫ్టర్ ఏ లాంగ్ టైమ్ కేసీఆర్ మీడియా ముందుకు వచ్చారుజనవరి 2 నుంచి జరిగే అసెంబ్లీ సెషన్‌కు కేసీఆర్?కృష్ణా జలాలు, పాలమూరు ఎత్తిపోతలపై కాంగ్రెస్ సర్కార్ తీరును తూర్పార బట్టారు. ఇక పోరు బాటే అంటూ హెచ్చరించారు. ఆ తర్వాత వారం రోజుల్లోనే అసెంబ్లీ స్టార్ట్ అయింది. మొదటి రోజు సమావేశాలకు సార్ అటెండ్ అయ్యారు. ప్రధాన ప్రతిపక్ష నేత అయిన కేసీఆర్ దగ్గరికి వెళ్లినారు

# సర్వాంగ సుందరంగా ముస్తాబైన విశాఖ

విశాఖ డిసెంబర్ 31 (నలు దిక్కులు) నేటి నుంచి సిఐటియు 18వ అఖిల భారత మహాసభఅరుణ తోరణాలతో ఎరుపెక్కిన సాగర తీరంకార్మికోద్యమానికి దిక్సూచిగా ఉన్న సిఐటియు పద్దెనిమిదవ అఖిల భారత మహాసభకు ఆతిథ్యమిస్తున్న విశాఖ ఉక్కు నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. బుధవారం నుండి అయిదు రోజుల పాటు జరిగే ఈ మహాసభకు దేశ నలుమూలల నుంచి 1600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. పలు పోరాటాల్లో రాటు దేలిన కార్మిక యోధులకు సాదరంగా స్వాగతం పలుకుతూ బ్యానర్లు, హోర్డింగ్‌లు వెలిశాయి. నగరంలోని ప్రధాన కూడళ్లన్నీ ఎర్ర తోరణాలతో ధగధగలాడుతున్నాయి. మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఉదయం ఆరు గంటలకు విశాఖ సాగర తీరంలో 'రెడ్ షర్ట్ వలంటీర్ల' కవాతు ఉత్తేజపూరితంగా సాగింది. బీచ్ రోడ్డు పొడవునా ఎర్ర జెండాలు రెపరెపలాడుతున్నాయి. మహాసభ జరిగే హాలుకు బాసుదేవ ఆచార్య, ఎంఎన్.లారెన్స్‌గా వేదికగా నామకరణం చేశారు. మహాసభ ప్రాంగణానికి కామ్రేడ్ అనతలవట్టం ఆనందన్ నగర్ పేరు పెట్టారు.

## నిరంతర పోరాటాలే లక్ష్యంగా

కార్మికవర్గ హక్కులపై దాడి, కార్పొరేట్, మనువాద దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక, కర్షక ప్రజా ఐక్యతే లక్ష్యంగా, నిరంతర పోరాటాలే మార్గంగా మహాసభలో ప్రతినిధుల చర్చలు సాగనున్నాయి. గత మహాసభ నుంచి ఇప్పటి వరకూ నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను



కేంద్రం విరమించుకోవాలని ఇప్పటికే నాలుగున్నరేళ్ళుగా సాగుతున్న పోరాటాలకు ఈ మహాసభ మరింత ఊపునివ్వనుంది. లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా పోరాటాలకు దిశానిర్దేశం చేయనుంది. పతాకావిష్కరణతో మహాసభ ప్రారంభమువుతుంది. అనంతరం కన్వెన్షన్ సెంటర్‌లోనే ప్రతినిధుల సభ జరుగుతుంది. మహా సభ ముగింపు రోజు అయిన జనవరి 4న మధ్యాహ్నం మూడు గంటలకు నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించను న్నారు. దీనికి ముందు భారీ కార్మిక ప్రదర్శన జరుగుతుంది. ఈ సభలో సిఐటియు అఖిల భారత నాయకులు ప్రసంగించనున్నారు. ఇప్పటికే ఈ నెల 27 నుంచి 'శ్రామిక ఉత్సవ్' పేరుతో ప్రారంభమైన సాంస్కృతిక, సాహిత్య, వైజ్ఞానిక ప్రదర్శనలు అందరిలో ఉత్సాహం నింపుతున్నాయి. అన్ని తరగతులనూ అలరిస్తూ మహాసభ విజయవంతానికి పురికొల్పేవిగా ఉన్నాయి. శ్రామిక ఉత్సవ్‌కు ప్రతి రోజూ ముఖ్య అతిథులుగా సినీ ప్రముఖులు, జిల్లాకు చెందిన ఐఎఎస్ అధికారులు హాజరవుతూ వాటిని విజయవంతం చేస్తున్నారు.నేటి ఉదయం పది గంటలకు ప్రారంభ సభమహాసభ బుధవారం ఉదయం పది గంటలకు విశాఖ బీచ్‌రోడ్డు ఎయు కన్వెన్షన్ హాలులో ప్రారంభ మవుతుంది. సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత పతాకావిష్కరణ చేయనున్నారు. పది ట్రేడ్ యూనియన్లకుపైగా జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు సౌహార్ద్ర సందేశాలను ఇవ్వనున్నారు




# మా వద్ద జీతం చేయాలంతే.

- నువ్వే కావాలి అంటూ మహిళలను వేధిస్తున్న తండ్రి కొడుకులు
- మహిళను వేధించిన మాజీ సర్పంచ్, అతని తండ్రి
- మాట విననందుకు ఇంటికి తాళం వేసిన కర్కషత్వం
- అప్పారెడ్డి గూడ గ్రామంలో సంఘటన
- పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళ అంజమ్మ
- మహిళను అన్ని విధాల వేధింపులకు గురి చేసిన వైనం
- న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని మహిళా హెచ్చరిక

(నలుదిక్కులు) డిసెంబర్ 31 చాలాకాలంగా యజమానుల వద్ద వారిని నమ్మి చాకిరి పనిచేస్తుంది.. అంతేకాదు ఆమె కుమారుడు కూడా వాళ్లది జీతం చేస్తున్నారు. యజమాని వద్ద తీసుకున్న అప్పు చెల్లించాక జీతం మానేసింది.. అయినా ఆ యజమానులు వదలడం లేదు నువ్వే కావాలి అంటూ వేధిస్తున్నారు. మాట విననందుకు ఇంటికి తాళం వేశారు. తమ కర్కషత్వం చూపించారు. ఓవైపు తండ్రి మరోవైపు కుమారుడి మద్ద నలిగిపోతున్న ఓ అమాయక, అభాగ్య పల్లె మహిళకు ఎదురైన కష్టాలు చూసి ఊరంతా నిట్టూరుస్తున్నారు. ఇక విషయంలోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామ మాజీ సర్పంచ్ జెకే నర్సింలు, అతని సత్తయ్య ఇరువురు అదే గ్రామానికి చెందిన అంజమ్మ పై గత కొన్ని రోజులుగా వేధింపులకు గురి చేస్తున్నట్లు మహిళ నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు వెలుగు చూడడంతో ఇప్పుడు అసలు విషయం బయటకు వస్తుంది. అంజమ్మ భర్త జంగయ్య చాలా కాలం క్రితం మరణించాడు. అయితే బతుకుదెరువు కోసం అదే గ్రామానికి చెందిన సర్పంచ్ జేకే నర్సింహులు అతని సత్తయ్య వద్ద పొలం పనులు ఇతర పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది అంతేకాదు అంజమ్మ కుమారుడు భరత్ కూడా వారి వద్దనే జీతం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో అతని వద్ద కొంత అప్పు తీసుకున్న అంజమ్మ ఆ అప్పును తీర్చివేసింది. అయితే పని మానేసింది తల్లి కొడుకు పని మానివేయడంతో ఓవైపు సత్తయ్య మరోవైపు అతని కుమారుడు జెకె నరసింహులు ఇరువురు తనను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నారని వేధిస్తున్నారని ఆమె మీడియా ముందు బోరున విలపించింది.

## నువ్వే కావాలి

తాను మీ వద్ద పనిచేయలేనని చెప్పిన వినకుండా తనను వేధిస్తున్నారని ఇప్పటికే వారివల్ల గ్రామంలో ఎంతో అప్రతిష్ట పాలు అయ్యానని బాధితురాలు అంజమ్మ పేర్కొంది. గ్రామ సర్పంచ్ జెకె తండ్రి సత్తయ్య వల్ల తన పరువు గ్రామాల్లో పోయిందని, ఆ తర్వాత అతని కుమారుడు కూడా అలాగే తయారయ్యాడని వావివర్సలు లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. కొన్ని విషయాలు చెప్పలేనని తనను కాల్చుకు తింటున్నారని ఇద్దరు తండ్రి కొడుకులు వేధిస్తున్నారని ఆమె పేరుకుంది. వారు చెప్పిన విధంగా నడుచుకోకపోవడంతో ఇంటికి తాళం వేశారని తనను రోడ్డు పాలు చేశారని తన పిల్లల ముందు ఇద్దరు తండ్రి కొడుకులు వచ్చి తను కావాలని వేధిస్తున్నారని ఆమె వాపోయింది. గతంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఎవరు పట్టించుకోలేదని ఈ కారణంగా తనపై వేధింపులు ఎక్కువగా ఉన్నాయని ఆమె తెలిపింది. వారి ఉద్దేశాలు వేరు తండ్రి కొడుకులు జెకే నరసింహులు సత్తయ్య ఎందుకు వేధిస్తున్నారని మీడియా ప్రశ్నించగా వారి ఉద్దేశాలు వేరు ఉన్నాయి సారు .. నేను వారి వల్ల గ్రామాల్లో ఎంతో బ్లేమ్ అయ్యా.. వారు నాకు అవసరం లేదు కానీ వారు నువ్వే కావాలి అంటూ అస్తమానం వేధించుకు తింటున్నారని ఇంట్లో ప్రశాంతంగా జీవించకుండా ఇంటికి తాళం వేసి వేధిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోలీసులు చెప్పినా కూడా వినకుండా ఇంటి తాళం తీయడం లేదని బాధిత మహిళ అంజమ్మ కన్నీరు మున్నీరుగా విలపించింది. వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేశానని గ్రామ పెద్దలు దృష్టికి తీసుకెళ్లాలని ఆమె మీడియాతో






# యువత జాగ్రత్తగా ఉండాలి

బూర్గంపాడు డిసెంబర్ 31(నలుదిక్కులు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ప్రజలకి యూత్ విజ్ఞప్తి యువత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది మందు తాగి బైకు ఇష్టం వచ్చినట్టు రీతిలో మీరు ప్రయాణం చేస్తే ఈ రాత్రి మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులు నా కొడుకు ఇంకా ఇంటికి రాలేదేంది అని ఆవేదన ఆలస్యంతో ఉంటారు అంతే కాదు ఏదైనా ప్రమాదాలు జరిగితే తనకున్న భార్య పిల్లలు కూడా అనాధలు అయ్యే పరిస్థితి ఉంటుంది కాబట్టి నూతన సంవత్సరం 2026 కు చాలా జాగ్రత్తగా యువత ఉండాల్సిన అవసరం ఉందని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు మీ పైన ఆధారపడి ఉన్న వారందరూ ఏదైనా జరగరానిది జరిగితే అనాధలు అయ్యే పరిస్థితి కూడా ఉంటుందని ఈసందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాం బూర్గంపాడు మండల ప్రజానీకానికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం యువత ఎంతో బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు వాట్సాప్ గ్రూపులో ఉన్న ఫ్రెండ్స్ కి నా మిత్రులకి అందరికీ నూతన సంవత్సరం శు



భాకాంక్షలు తెలియజేస్తున్నాను




# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ జితేష్ వి పటేల్

## బొకేలు శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్

చుంచుపల్లి డిసెంబర్ 31 (నలు దిక్కులు):జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం ఆనందం శాంతి సమృద్ధి తీసుకురావాలని జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారుఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు బొకేలు పుష్పగుచ్ఛాలు శాలువాలు తీసుకొని




రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు శాలువాలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని,సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు

# జూలూరుపాడు మండలం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



జూలూరుపాడు డిసెంబర్ 31 (నలుదిక్కులు): మండల పరిధిలో ఉన్న ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు మరియు ప్రెస్ క్లబ్ స్థాపించి ఒక సంవత్సరం ఆయన సందర్భంగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు కార్యక్రమంలో కేక్ కట్ చేసి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూక్య వీరు నాయక్ కు కేకును తినిపించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు దోమలపల్లి గోపి నాయుడు. సహాయ కార్యదర్శి భూక్య రమేష్. గౌరవ అధ్యక్షులు యాట సురేందర్. ధారావత్ రాము. కమిటీ సభ్యులు కంచపోగు నరసింహారావు. మంద లక్ష్మణ్ తంబర్ల నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కారించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

## సిపిఎం ఆధ్వర్యంలో బహిరంగ లేఖ

సంగారెడ్డి జిల్లా ప్రతినిధిడిసెంబర్ 31, (నలు దిక్కులు) ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి బహిరంగ లేఖ పంపించటం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో సమస్యల విద్యార్థులు సమస్య లు తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. ప్రభుత్వం పాఠశాల లో మంచినీళ్లు, వాష్ రూమ్ లు సరిగా లేక విద్యార్థులు టీచర్ లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మునిపల్లి మండలం పెద్ద లోడి గ్రామం లో ప్రభుత్వ హై స్కూల్ లో ఉన్న మంచినీటి కోసం విద్యార్థులు అవస్థలుపడుతున్నారని అన్నారు. ప్రతి సారి విద్యాధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదని విమర్శించారు. పాఠశాలలో పిఈటీ టీచర్ లేరు. కావున కలెక్టర్ చర్యలు తీసుకొని పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు నర్సిములు, రమేష్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

